క్లుప్తంగా

రైతు సంక్షేమానికి పెద్ద పీట



వైఎస్సార్ జలకళ మోటార్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న వైస్ ఎంపీపీ, గ్రామ సర్పంచ్

బేతంచెర్ల: బేతంచెర్ల: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతు సంక్షేమానికి పెద్దపీట వేశారని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు బాబుల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రంగస్వామి, గూటుపల్లె సర్పంచ్ శ్రీరాములు తెలిపారు. మండల పరిధిలోని గూటుపల్లెకు చెందిన చాంద్ బాషా, రంగస్వామికి వైఎస్సార్ జలకళ పథకం కింద బోర్లు వేయించడంతోపాటు మోటార్‌లను ప్రభుత్వం అందజేసింది. ఈ మేరకు ఆదివా రం బోరుబావులకు మోటార్ ఏర్పాటును వారు ప్రారంభించి మాట్లాడారు. వైఎస్సార్ జలకళ పథకాన్ని ప్రవేశ పెట్టి చిన్న, సన్న కారు రైతులకు వైఎస్సార్ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నా యకులు భరణి, సుధాకర్, రాజేంద్రప్రసాద్, గోపాలు, రాజు పాల్గొన్నారు.

వాహన మిత్రకు దరఖాస్తు చేసుకోండి

డోన్ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వాహ న మిత్రకు దరఖాస్తు చేసుకోవాలని డోన్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. అర్హులైన వాహనదారులు, డ్రైవర్లు ఈనెల 7వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలన్నారు. సొంత గా మూడు, నాలుగు చక్రాల ఆటో, అద్దె కార్లు, జీపులు, రేషన్ బియ్యం సరఫరా చేసే ఆటోలు నడిపే డ్రైవర్లు యజమానులు అర్హులన్నారు. వీరికి తెల్ల బియ్యం కార్డు కల్గి ఉండాలన్నారు. గతంలో అర్హత సాధించిన వారి జాబితా అందుబాటులో ఉందని, పరిశీలించుకోవచ్చన్నా రు. ఈనెల చివరి వారంలో అర్హులైన వారందరికీ వాహన మిత్ర పథకం ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రూ.10వేలు సాయం అందించనున్నట్లు ఆయన తెలిపారు.

ఆర్ఎంపీపై కత్తితో దాడి

బేతంచెర్ల: మండల పరిధిలోని బుగ్గానిపల్లెలో ఆర్ఎంపీ వైద్యుడు అబ్దుల్ రహీంపై అదే గ్రామానికి చెందిన ఆవుల సుధాకర్ కత్తితో దా డిచేశారు. గ్రామస్తుల వివరాల మేరకు ఆవుల సుధాకర్ భార్యను హత్య కేసులో ఏడేళ్లు జైలు శిక్ష అనుభవించి రెండేళ్ల కిందట విడుదల అయ్యాడు. అతనికి మానసికస్థితి సరిగా లేదు. ఈక్రమంలో ఆర్ఎంపీపై కత్తితో శరీరంపై, చేతి వేళ్లపై దాడి చేశాడు. కత్తి పదునుగా లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందజేసి అతనిని పట్టించారు.

వ్యవసాయానికి విద్యుత్ సరఫరా వేళలు

కోవెలకుంట్ల: మండలంలోని ఫీడర్ల పరిధిలో సోమవారం నుంచి వ్యవసాయ రంగానికి పగటి వేళల్లో తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఏడీఈ ఖాజావలి చెప్పారు. కోవెలకుంట్ల, గుళ్లదూర్తి, కలుగొట్ల విద్యుత్ సబ్‌స్టేషన్ల ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరా వేళలను తెలియజేశారు. జోళదరాశి, భీమునిపాడు, అమడాల,గుంజలపాడు, గుళ్లదూర్తి, పొట్టిపాడు, హరివరం, కొత్తపల్లె, అల్లూరు, రేవనూరు, కలుగొట్ల, కొప్పెర్ల ఫీడర్ల పరిధిలోని ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందని వివరించారు.

ముగిసిన జార్తలు

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని పెట్నికోటలో శనివారం రాత్రి ప్రారంభమైన మౌలాలి స్వామి జార్తలు ఆదివారం తెల్లవారు జామున ముగిశాయి. ప్రతి ఏటా మొహర్రం తర్వాత జార్తలు జరుపుకోవడం ఆనవాయితీ. మౌలాలి స్వామి పీరును ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని స్వామికి చక్కెర చదివింపులు చేశారు. మేళ తాళాల మధ్య మౌలాలి స్వామి పీరును గ్రామంలోని వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.

ఆర్థిక సాయం



నగదు అందిస్తున్న బలిజ సంఘం పెద్దలు

అవుకు: మండల కేంద్రం అవుకులోని బలిజ కుటుంబానికి చెందిన వ్యక్తి ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు అవుకు బలిజ సంఘం పెద్దలు మృతుడు గెనికల బాల నరసింహుడు ఇంటికి వెళ్లి మృతదేహానికి పూల మాలను వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమవంతుగా ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కునుకుంట్ల రామన్న, కంపిలి నారాయణ, వేటూరి రమణ, జక్కామధు, వెంకటేశ్వర్లు, మెడికల్ ప్రసాద్, వేణుగోపాల్, మామిళ్ల సుబ్బన్న, గుర్రాల రామాంజినేయులు, గాజుల కృష్ణకుమార్ పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పించండి

బేతంచెర్ల: మణిపూర్ రాష్ట్రంలో మహిళల మాన ప్రాణాలకు రక్షణ కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను మండల ఫాస్టర్ అసోసియేషన్ సభ్యులు ప్రసాద్, హెన్రీబాబు, యకోబ్ మేకల నాగరాజు కోరారు. ఈమేరకు ఆదివారం పట్టణంలోని రైల్వే గేటు నుంచి మండల ఫాస్టర్స్ అసోసియేషన్, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల గుండా నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఫాస్టర్లు దాసు, పాపారాయుడు, సంపత్ కుమార్, సంజీవ రాయుడు, వినోద్, కిరణ్, శేఖర్, మతసామరస్య వేదిక అధ్యక్షుడు నూర్ అహ్మద్ పాల్గొన్నారు.

బాబు ప్రాజెక్టుల సందర్శన...ఓ కుట్ర!

- ఉనికిని కాపాడుకునేందుకు టీడీపీ అధినేత దిగజారుడు రాజకీయాలు
- ఉద్దేశపూర్వకంగా రెచ్చగొడుతూ వ్యాఖ్యలు
- పుంగనూర్ విధ్వంసం... పోలీసులపై దాడి.. వ్యూహాత్మకం
- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న ప్రతిపక్ష నేత
- అన్నివిషయాలు గమనిస్తున్న ప్రజల తిరుగుబాటు చవిచూడక తప్పదు
- ధ్వజమెత్తిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె: ప్రతి ఇంటికీ నేరుగా సంక్షేమ పథకాల ఫలాలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి రోజురోజుకూ ప్రజాదరణ పెరుగుతుందని, దీన్ని జీర్ణించుకోలేని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎద్దేవా చేశారు. తన ఉనికిని కాపాడుకునేందుకు బాబు చేపట్టిన రాయల సీమ ప్రాజెక్టుల సందర్శన ఓ కుట్ర అని విమర్శించారు. పుంగనూర్‌లో జరిగిన విధ్వంసం...పోలీసులపై దాడి..బాబు పన్నిన వ్యూహాత్మక కుట్ర అని కాటసాని ధ్వజమెత్తారు. పట్టణంలోని ఆయన స్వగృహం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాయలసీమ ప్రాజెక్టుల సందర్శన అంటూ చంద్రబాబు విధ్వంసం సృష్టిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని మండిపడ్డారు. టీడీపీ పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతుందని, తెలుగుతమ్ముళ్లు సైతం అయోమయంలో పడ్డారని, దీంతో బాబు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఏదోవిధంగా అలజడి సృష్టించి టీడీపీ నాయకులు, కార్యకర్తలకు నేను ఉన్నాని చెప్పుకునేందుకు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ విధ్వంసాలు సృష్టిస్తూ దిగజారుడు రాజకీయాలకు తెరలేపారన్నారు. పుంగనూర్‌లో ర్యాలీకి అనుమతి లేదని పోలీసు ఉన్నతాధికారులు విన్నవించినా... గౌరవంగా అడ్డగించినా ఉద్దేశపూర్వకంగానే అలజడి సృష్టించారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పోలీసులపై దాడికి పాల్పడడం హేయమైన చర్య అని ఖండించారు. గాయాలైన పోలీసులపై బాబు కనీసం సానుభూతి తెలపాల్సిందిపోయి పోలీసు వ్యవస్థను కించపరచే విధంగా వాఖ్యలు చేయడం విచారకరమన్నారు. నలభైఏళ్ల ఇండస్ట్రీ అని పదపదే చెప్పుకునే బాబు పెద్దరికం ఏమైందని ప్రశ్నించారు. సీఎం పదవి నాకు కొత్త కాదు అని ఎటకారంగా మాట్లాడే చంద్రబాబు సీమకు ఏమి చేశారో చెప్పాలని నిలదీసిన ఎమ్మెల్యే కాటసాని... ఇప్పుడు రాయలసీమ ప్రాజెక్టుల సందర్శన అంటూ రాజకీయ నాటకం ఎంతవరకు న్యాయమన్నారు. సొంత జిల్లా చిత్తూరులోనూ మొదటికే మోసం జరిగేట్టుందని భయపడి చంద్రబాబు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ విధ్వంసాన్ని రచించి అమలు చేశారని, ప్రజలు అన్నివిషయాలు గమనిస్తున్నారని, ప్రజాతిరుగుబాటు చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. బాబు అధికారంలో ఉన్న సమయంలో రాయలసీమ ప్రాంత వాసులకు ఏ ఒక్క ప్రాజెక్టు కూడా తీసుకురాలేదన్నారు. ఆ సమయంలో ఎస్సార్‌బీసీ ద్వారా నీటిని కూడా విడుదల చేయించలేని ఘనత బాబుకే దక్కిందని ఎద్దేవా చేశారు. 2004లో దివంగత వైఎస్సార్ ముఖ్యమంత్రి అయిన వెంటనే ఎస్సార్‌బీసీకి నీటిని విడుదల చేయించి రాయలసీమ ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఆ సమయంలోనే జీఎన్ఎస్ఎస్, రాయలసీమలోని మరిన్ని ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టారని గుర్తు చేశారు.

బీసీ... హుందాగా వ్యవహరించు..

చంద్రబాబు దిగజారుడు రాజకీయాలను టీడీపీ నాయకులు సైతం ఆదర్శంగా తీసుకుని ఎక్కడిక్కడ రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని ఆరోపించారు. ఈ కోవలోనే టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి మరీ రెచ్చిపోతున్నారని, రౌడీలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాజకీయాల్లో హుందాగా ప్రజా సమస్యలపై పోరాడాలని సూచించారు. అలా కాకుండా రౌడీలా తనను, తమ నాయకులను, కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేపడితే ప్రజల తిరుగుబాటు చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. తాను చాలా శాంతియుతంగా కేవలం నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి సారించి ముందుకు సాగుతున్నానని, రెచ్చగొట్టే వ్యాఖ్యలతో తన సహనాన్ని పరీక్షించొద్దని, సహనం నశించినప్పుడు పర్యావసనలు ఎలా ఉంటాయో నీ ఊహకు కూడా అందవని మరోమారు ఘాటుగా హెచ్చరించారు.

పెన్సిలిన్ ఇంజెక్షన్ మానవాళికి మనుగడ



ఫ్లెమింగ్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

డోన్ టౌన్ : పెన్సిలిన్ ఇంజక్షన్ కనుగోనడం ద్వారా మానవాళి మనుగడకు ఎంతో దోహదపడిందని ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు భవాని, గోపాల్, సామాజిక కార్యకర్త మహ్మద్‌రఫీ అన్నారు. పెన్సిలిన్ ఆవిష్కకర్త అలెగ్జాండర్ ఫ్లెమింగ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే మొట్ట మొదటి యాంటీబయాటిక్ పెన్సిలిన్ కనుగొన్న వ్యక్తి ఫెమ్లింగ్ అన్నారు. ఎన్నో రకాలైన ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ కలిగించారన్నారు. ఈలాంటి వారి సేవలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకుని స్మరించుకోవాలని సూచించారు.

హాల్ టికెట్ మార్ఫింగ్ చేసి..

డోన్ టౌన్: హాల్ టికెట్‌ను మార్ఫింగ్ చేసి డిగ్రీ పరీక్షలు రాస్తూ ఓ విద్యార్థి పట్టుబడ్డాడు. డోన్ పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ప్యాపిలి మండలం మాన్‌దొడ్డికి చెందిన బి.రవి కుమార్ డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవలే రెండో సంవత్సరం సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. రవికుమార్ పరీక్ష ఫీజు చెల్లించకపోవడంతో హాల్ టిక్కెట్ రాలేదు. అయితే, సదరు విద్యార్థి తన ఫస్ట్ ఇయర్ హాల్ టికెట్‌ను మార్ఫింగ్ చేసి స్థానిక సాయిశ్రీ డిగ్రీ కళాశాలలో పరీక్షలకు హాజరవుతున్నాడు. శనివారం కళాశాల సిబ్బంది గుర్తించి పట్టుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. విద్యార్థిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ప్రాజెక్టుల సందర్శన పేరుతో శాంతిభద్రతలకు విఘాతం

- ఏపీ ఐడీసీ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి

కోవెలకుంట్ల: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు రాయలసీమ ప్రాజెక్టుల సందర్శన పేరుతో రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తున్నాడని ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. పట్టణంలోని స్వగృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల ఉమ్మడి చిత్తూరు జిల్లా పుంగనూరులో విధ్వంసం సృష్టించిన చంద్రబాబు టీడీపీ ఉనికిని కాపాడుకోవడానికి చిల్లర రాజకీయం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలను కాపాడే పోలీసులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. రాజకీయాల్లో 40 సంవత్సరాల ఇండస్ట్రీ అని చెప్పుకునే బాబు రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడన్నారు. 2024 ఎన్నికల్లో ఎలాగైనా అధికారంలోకి రావాలని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై కుట్ర రాజకీయాలు చేస్తున్నాడని మండిపడ్డారు. ఎన్ని కుతంత్రాలు చేసినా ప్రజలంతా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పక్షాన ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో టీడీపీని మరలా ఇంటికే పరిమితం చేస్తారన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కర్రా దంపతులు

ప్రశాంతజీవనం సాగించండి



కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ ప్రవీణ్‌కుమార్

డోన్ టౌన్ : రౌడీషీటర్లు గతాన్ని వీడి ప్రశాంత జీనం సాగించాలని, సమాజంలో గౌరవంగా మెలగాలని పట్టణ సీఐ ప్రవీణ్‌కుమార్ సూచించారు. స్థానిక స్టేషన్‌లో పట్టణానికి చెందిన రౌడీ షీటర్లకు ఆదివారం సీఐ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీ షీటర్లుగా పేరు నమోదు అయిన వారు ఏలాంటి కేసులో ప్రమేమున్నా ఉపేక్షించేది లేదన్నారు. రౌడీషీటర్లపై పోలీసుల నిఘా ఉంటుందన,ఇ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, ప్రోత్సహించిన సహించేది లేదని, పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే మా దృష్టికి తీసుకరావాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని, పోలీసులు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. మట్కా, జూదం, మద్యం, మత్తు పదార్థాల విక్రయాల జోలికి వెళ్లొద్దని సూచించారు. పట్టణం విడిచి ఎక్కడికైన వెళ్లుంటే స్థానిక పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. సమాజంలో గౌరవ ప్రదంగా బ్రతికేందుకు నచ్చిన రంగంలో కష్టపడి కుటంబాన్ని పోషించుకోవాలని, పిల్లలకు ఉన్నత భవిష్యత్తును ఇవ్వాలని సూచించారు.

ఫ్రీ ఫుడ్ సెంటర్ భవన నిర్మాణానికి భూమిపూజ



భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

డోన్ : రోటరీక్లబ్ ,ఆధ్వర్యంలో ఫ్రీ ఫుడ్ సెంటర్, హెల్పింగ్ హ్యాండ్స్ నూతన భవన నిర్మాణానికి ఇన్నర్‌వీల్ క్లబ్ ఫౌండర్ రాజా సుజాత ఆదివారం భూమిపూజ చేశారు. రోటరీక్లబ్ వ్యవస్థాపకులు ఆర్‌టీఎస్ ఫౌండర్ రాజా విజయ్‌కుమార్, సుజాత రూ.30వేల ఆర్థిక సాయం అందించినట్లు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ లక్ష్మిరెడ్డి తెలిపారు. భవనం పూర్తయ్యాక పేదలకు ప్రతిరోజు ఉచిత భోజన వసతి కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో సభ్యులు జగన్‌మోహన్, సప్తశైల తిమ్మయ్య, నాగరాజు, డిష్ రఫీ, దశరథ రామిరెడ్డి, ఎల్ఐసీ శంకర్‌గౌడ్, సత్యసేనారెడ్డి, జింకల క్రిష్ణ, శేఖర్ యాదవ్, రాజయ్యగౌడ్, జొన్నలగడ్డ శ్రీను, ఇన్నర్‌వీల్‌క్లబ్ అధ్యక్షురాలు శాలిని, సభ్యులు మలిశెట్టి శారద, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందజేయాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

డోన్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత పారదర్శకంగా జవాబుదారితనంతో అర్హులైన పేదలకు అందించేందుకు సచివాలయ ఉద్యోగులు ప్రయత్నించాలని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ సూచించారు. టీసీఐఎల్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఫోటాన్ ఇనిస్టిట్యూట్‌లో సచివాలయ అధికారులు, సిబ్బందికి డిజిటల్ అండ్ సోషల్ మీడియా అవేర్‌నెస్ ప్రోగ్రాంలో ఏర్పాటు చేసిన శిక్షణను రాజేష్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ అనంతరం కంప్యూటర్, సోషల్ మీడియాపైన పూర్తి అవగాహన ఉంటుందన్నారు. కార్యక్రమంలో మొదటిరోజు నంద్యాల, ఆళ్లగడ్డ, నందికొట్కూరు, బేతంచెర్ల మున్సిపాలిటీల్లో పనిచేసే అధికారులు, ఉద్యోగులకు శిక్షణ ఇచ్చారు. శిక్షణ కార్యక్రమం వరుసగా నెలరోజుల పాటు ఉంటుందని ఇనిస్టిట్యూట్ అధికారులు శేషసాయినాథ్, సమరారెడ్డి తెలిపారు.

బాలుడికి గాయాలు

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని హనుమంతుగుండంలో మొహర్రం వేడుకల్లో భాగంగా ఆదివారం నిప్పుల గుండంలో బాలుడు నగేష్ అదుపు తప్పి పడటంతో గాయపడ్డాడు. వివరాలిలా ఉన్నాయి. మొహర్రం పండుగలో భాగంగా భక్తులు పీర్లను ఎత్తుకొని చావిడి వద్ద ఉన్న గుండంలో భక్తులతోపాటు బాలుడు నగేష్ దిగే ప్రయత్నం చేయగా అదుపు తప్పి పడ్డాడు. తక్షణమే స్థానికులు బయటకు లాగారు. కాళ్లు,చే తులకు స్వల్పంగా కాలాయి. కుటుంబ సభ్యులు చికిత్స కోసం వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగులోని ఆసుపత్రికి తరలించారు.

ఇంటింటికీ తాగునీరు అందించడమే లక్ష్యం

- రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపి రాజశేఖర్ రెడ్డి



లబ్ధిదారురాలికి బుక్‌లెట్ అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

డోన్ : ఈ ఏడాది చివరి నాటికి రూ.350 కోట్లతో చేపట్టిన వాటర్ గ్రిడ్ పథకం ద్వారా డోన్ నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ మంచి నీటిని సరఫరా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మండలంలోని చనుగొండ్ల, ఇందిరాం పల్లె గ్రామాల్లో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యమాన్ని వారు నిర్వహించారు. జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రామ చంద్రుడు, తదితర నాయకులు, అధికారులతో కలిసి వారు గడపగడపకు వెళ్లి సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రామాలను వివరించారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి చొరవతో డోన్ నియోజకవర్గంలో రూ. 2400కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టిన విషయం వారు గుర్తు చేశారు. కుల మతాలు, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందించిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రతి నెలా వలంటీర్లు ఇంటివద్దకే వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు అందజేయడం, వైఎస్ఆర్ ఆసరా, రైతుభరోసా, అమ్మఒడి, విద్య, వసతి దీవెన, పొదుపు మహిళలకు సున్నావడ్డీలాంటి పథకాలెన్నో అమలు చేస్తున్న విషయాన్ని గ్రామస్తులకు వివరించారు. అనంతరం ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల వివరాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా చనుగొండ్లలో రూ.26లక్షలతో నిర్మించనున్న 60 వేల లీటర్ల సామర్థ్యం ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణానికి రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడులు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో చనుగొండ్ల సర్పంచ్ రామలక్ష్మి, ఎంపీటీసీ సునిత, చనుగొండ్ల, ఇందిరాంపల్లె వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకోబరావు, కేశవరామయ్య, మద్దిరెడ్డి, దాదాబాషా, దేవేంద్ర, గోపాల్, తిమ్మన్న, నాగేషులు, చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్‌రెడ్డి, దొరపల్లె చిరంజీవి, నక్కవాగులపల్లె భాస్కర్‌రెడ్డి, ఉడుములపాడు క్రిష్టారెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ వరప్రసాద్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.



ఓవర్‌హెడ్ ట్యాంకుకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

కోడి పందెం స్థావరాలపై దాడులు!

డోన్ టౌన్ : మండలంలోని మల్యాల గ్రామ సమీపంలోని పొలాల్లో, వంకల్లో గుట్టుగా సాగిస్తున్న కోడి పందేల స్థావరాలపై ఆదివారం సాయత్రం రూరల్ ఎస్ఐ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు చేశారు. పలువురిని అరెస్టు చేసినట్లు సమాచారం. పట్టణంతో పాటు మల్యాల, సీసంగుంతల, లక్కుంపల్లె తదితర గ్రామాలకు చెందిన వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అదుపులోకి తీసుకున్న వారి నుంచి నగదు, వాహనాలు, కొడి పుంజులను స్వాధీనం చేసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే పోలీసుల దాడులను పసి గట్టిన మరి కొందరు పరారుకాగా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిసింది. ఈ విషయాన్ని రూరల్ పోలీసుల దృష్టికి తీసుకెళ్లగా ఎస్ఐతో పాటు సిబ్బంది తనిఖీల కోసం వెళ్లారని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని చెప్పారు.

నివాళి

డోన్ టౌన్ : ప్రజా గాయకుడు గద్దర్ ఆకాల మృతి తెలిసి పలు ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నివాళుర్పించారు. ప్రజా సంఘాల నాయకులు స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద గద్దర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. గద్దర్ సేవలను నాయకులు గుర్తు చేశారు. కాంగ్రెస్, ఎరుకల హక్కుల సంఘం, ఎమ్మార్పీస్, ఆర్‌పీఐ నాయకులు మద్దిలేటి, రాగుల రాముడు, నాగన్న, ఖాసీంసాహెబ్, చిరంజీవి, జయరాముడు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

డోన్ : విప్లవ రచయిత, గాయకుడు గుమ్మడి విఠల్ రావ్ అలియాస్ గద్దర్ ఆకస్మిక మృతిపట్ల పలువురు ప్రజాసంఘాల నాయకులు, ప్రజాస్వామ్యవాదులు సంతాపం వ్యక్తం చేశారు. పేద, పీడిత ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి గద్దర్ అని ప్రభుత్వ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి భానుసింగ్, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి శీలం భాస్కర్‌నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో కీర్తించారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

బనగానపల్లెరూరల్: ప్రస్తుతం జరుగుతున్న వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ నాయకులు బుచ్చర్ల నరసింహులు, జిల్లా అధ్యక్షుడు శేషు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం స్థానిక మార్కెట్‌యార్డు ఆవరణలో నియోజకవర్గస్థాయి సన్నాహ సదస్సు ఆ సంఘం నియోజకవర్గ వర్కింగ్ ప్రసిడెంట్ జీవీ నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకణకు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. వర్గీకరణ సాధనలో భాగంగా త్వరలో హైదరాబాద్‌లో మాదిగల విశ్వరూప సభ నిర్వహించనున్నామని, మాదిగలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కడియాల జయరాముడు, పెద్దమునెయ్య, కత్తి ఓబులేస్, శివనారాయణ, దేవరాజు, హరికృష్ణ, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

మారిన ఆర్టీసీ బస్టాండ్ రూపురేఖలు!



నూతనంగా నిర్మించిన బేతంచెర్ల ఆర్టీసీ బస్టాండ్



బస్టాండ్ ముందు భాగాన ఆకర్షణీయంగా ముఖద్వారం

బేతంచెర్ల: మండల కేంద్రం బేతంచెర్ల ఆర్టీసీ బస్టాండ్ రూపురేఖలు మారుతున్నాయి. కనీస వసతులకు కరువైన బస్టాండ్‌ను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చొరువతో సుందరంగా మారుతుంది. ఈ బస్టాండ్ ఆధునీకరణకు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి రూ.1.33 కోట్ల నిధులు మంజూరు చేయించారు. గతంలో ఉన్న మూడు ప్లాట్ ఫామ్స్ ఉండగా ప్రయాణికుల సౌకార్యర్థం ఐదు ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా మరుగుదొడ్లు, ప్రాంగణంలో సీసీ రోడ్లు, గ్రానైట్ ఫ్లోరింగ్, క్లాడింగ్, గ్లోసన్ బోర్డులు, రిసెప్షన్ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. ముఖద్వారం సుందరంగా నిర్మించి మొక్కలు కూడా నాటారు. దీంతో బస్టాండ్ ఆకర్షణీయంగా మారింది. ప్రస్తుతం బస్టాండు ముందు భాగాన కొంపౌండు నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. బేతంచెర్ల బస్టాండేనా అన్నట్లుగా మారిపోయిందా ప్రాంతం. ఈ నెలలోపు అన్నిపనులు పూర్తిచేసి బస్టాండ్‌ను మంత్రి బుగ్గన చేతుల మీదుగా ప్రారంభించేందుకు వైఎస్సార్‌సీపీ నాయకులు సర్వం సిద్ధం చేస్తున్నారు.



ఆర్టీసీ బస్టాండ్ కాంపౌండ్ నిర్మిస్తున్న దృశ్యం



కొలిమిగుండ్ల బస్టాండ్ ప్రాంగణంలో సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

చురుగ్గా అభివృద్ధి పనులు

కొలిమిగుండ్ల: మూడు జిల్లాల సరిహద్దులో ఉన్న కొలిమిగుండ్ల ఆర్టీసీ బస్టాండ్‌కు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని బస్టాండ్ సమస్యలను రామ్‌కో సిమెంట్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కంపెనీ ప్రతినిధులు రూ.30 లక్షల సీఎస్ఆర్ నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు బస్టాండ్ ప్రాంగణంలో చేపట్టిన సిమెంట్ రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి. గతంలో ఉన్న మట్టిని తొలగించి కాంక్రీట్ బెడ్ వేశారు. రెండు రోజుల్లో రోడ్డు పనులు పూర్తి కానున్నాయి. 1992లో ఆర్టీసీ బస్టాండ్ నిర్మించారు. విశాలమైన ప్రాంగణంలో గుంతలు ఏర్పడటంతో పాటు వర్షాకాలంలో ప్రయాణికులు చాలా అవస్థలు పడేవారు. బస్టాండ్ ఆవరణలో ఉన్న టాయ్‌లెట్ల ఆధునీకరణకు రామ్‌కో కంపెనీ రూ.5లక్షలు మంజూరు చేసింది. బస్టాండ్‌ను సుందరంగా తీర్చిదిద్దుతుండడంతో స్థానికులతో పాటు ప్రయాణికులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, రామ్‌కో సిమెంట్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.